క్లుప్తంగా

మున్సిపల్ కార్పొరేషన్‌లో బదిలీలు

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సీసీగా విధులు నిర్వహిస్తున్న ఇర్ఫాన్ అలీని బదిలీచేసి ఎలక్షన్ విభాగానికి మార్చారు. కొత్త సీసీగా శానిటేషన్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్ శామయ్యను నియమిస్తూ కమిషనర్ దిలీప్‌కుమార్ సర్క్యులర్ జారీచేశారు. సోమవారం శామయ్య చార్జి తీసుకున్నారు. కమిషనర్ సీసీలను తరచూ బదిలీలు చేస్తున్నారు. కమిషనర్ సీసీలుగా విధులు నిర్వహిస్తున్నవారు తరచూ వివాదాల్లో నానుతున్నారు. వారిపై పలువురు కమిషనర్‌కు ఫిర్యాదులు చేస్తున్నారు. దాంతో ఇప్పటివరకు ముగ్గురు సీసీలను బదిలీచేశారు. సాధారణ బదిలీల్లో భాగంగానే సీసీను బదిలీచేసినట్లు కమిషనర్ దిలీప్‌కుమార్ తెలిపారు. బర్త్ అండ్ డెత్ సెక్షన్ ఇన్‌చార్జిగా రాజేశ్వరికి అప్పగించారు. 18 సంవత్సరాలుగా ఈ విభాగానికి హెడ్‌గా వ్యవహరించిన దేవీదాస్ పదోన్నతిపై ఆదిలాబాద్ జిల్లాకు డీఎస్‌వో (డిస్ట్రిక్ట్ స్టాటిస్టికల్ ఆఫీసర్)గా పదోన్నతి పొందారు. దేవీదాస్ డిజిట్ కీని, బాధ్యతలను రాజేశ్వరికి అప్పగించారు. సెక్షన్ ఇన్‌చార్జితోపాటు ఈ విభాగంలో 8 మంది విధులు నిర్వహిస్తున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ:మండలంలోని తాళ్లరామడుగు గ్రామంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు సోమవారం పంపిణీ చేశారు. కర్క రమకు రూ. 20 వేలు, తాళ్ల లలితకు రూ. 19 వేలు, లక్కం రమ్యకు రూ. 13,500 విలువ గల చెక్కులను అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, బాకారం సంతోష్, కుందేళ్ల శ్రీనివాస్, గంగారం, శశికిరణ్,దాసు,నర్సయ్య పాల్గొన్నారు.

ఆత్మీయ భరోసా ఇవ్వాలి

సిరికొండ: వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసాను వెంటనే విడుదల చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా సోమవారం నిర్వహించారు. తహసీల్దార్ రవీందర్ రావుకు వినతి పత్రం అందజేశారు. బాల్‌రెడ్డి, కిషోర్, భూమాగౌడ్, నిమ్మల రాములు, పెద్ద గంగాధర్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు విరాళం అందజేత

ధర్పల్లి: మండలంలోని వాడి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌కు ఎస్‌జీటీయూ తరపున జిల్లా అధ్యక్షులు వెంకటరమణ రూ.5 వేల విరాళాన్ని సోమవారం అందించారు. ఇటీవల భారీ వరదలతో ప్రహరీ కూలిపోవడంతో పాటు పాఠశాల గదులు, ఆవరణ పూర్తిగా బురదతో పేరుకుపోయింది. పాఠశాలను సందర్శించిన ఎస్‌జీటీయూ నాయకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్నకుమార్‌కి మనోధైర్యాన్ని అందించారు.పాఠశాల పరిస్థితులను స్థానిక ఎమ్మెల్యేతో జిల్లా విద్యాశాఖ అధికారికి వివరించినట్లు ఎస్‌జీటీయూ నాయకులు పేర్కొన్నారు. ఎస్‌జీటీయూ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు నరేందర్ తదితరులున్నారు.

రోడ్లకు మరమ్మతులు

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్, తూంపల్లి గ్రామాల వద్ద వర్షాలకు కోతకు గురైన రోడ్లకు మరమ్మతులు సోమవారం చేపట్టారు. గుంతల్లో మొరం పోసి చదును చేస్తున్నారు. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి రోడ్డు లేక ఇబ్బంది అవుతుండటంతో ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక చొరవతో రోడ్లకు వెనువెంటనే మరమ్మతులు చేయిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పనులను వారు పరిశీలించారు. పెద్దవాల్గోట్‌లో పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, గాదారి నర్సారెడ్డి, నర్సింగ్ జాగిరావు నర్సారెడ్డి, తూంపల్లిలో బాల్‌రాజ్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ మాన్‌సింగ్, లక్ష్మణ్, దేవరాజు, లింగం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	107,200	వెండి(కిలో)	1,28,500
22 క్యారెట్స్	98,975		– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	40	80	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
జీర్నికుకాయ	80	140	గోబిగడ్డ	15	30
కాకరకాయ	25	50	గోబిపువ్వు	25	50
వంకాయ	40	80	బీట్‌రూట్	25	50
పాలకూర	50	100	కరివేపాకు	40	80
మెంతికూర	70	120	చామగడ్డ	30	60
కొత్తిమీర	40	80	చిక్కుడుకాయ	50	100
పుదీనా	50	100	గోరుచిక్కుడు	50	100
క్యాప్సికం	40	80			

–సుభాష్‌నగర్

విభిన్న రూపాయ.. వినాయకాయ



వినాయక్‌నగర్‌లోని హైందవ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో.. బాలగణపతి మట్టి విగ్రహం



ఖిల్లా రోడ్డులో మమ్మదేవి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పద్మనాభస్వామి రూపంలో గణేశ్

నిజామాబాద్ రూరల్ : నగరంలోని వివిధ మండపాల నిర్వాహకులు విభిన్న రకాల వినాయకులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఖిల్లా రోడ్డులో శ్రీమమ్మదేవి యూత్ ఆధ్వర్యంలో పద్మనాభస్వామి రూపంలో గణేశ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అలాగే వర్నిచౌరస్తాలో భక్త హిందూ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో విభూతి గణేశ్, ఖిల్లా చౌరస్తాలోని శ్రీశివసేన యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో గణేశ్, మమ్మదేవినగర్‌లో శ్రీభజరంగ్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో గోమతి చక్రాల గణేశ్, బురుడుగల్లి గాజులపేటలో శ్రీరవీంద్రగణేష్ మండలి ఆధ్వర్యంలో పసుపుకొమ్ములతో గణేశ్, ఖిల్లా రోడ్డు చౌరస్తాలో రైజింగ్ స్టార్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మట్టి దీపాలతో గణేశ్, వినాయక్‌నగర్‌లోని హైందవ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బాల గణపతి మట్టి విగ్రహం, చంద్రశేఖర్‌కాలనీలో శ్రీ సిద్ధివినాయక గణేశ్ మండలి ఆధ్వర్యంలో పద్మనాభస్వామి గణేశ్, రాణాగల్లిలో ఏర్పాటు చేసిన శ్రీమారుతి గణేష్ మండలి ఆధ్వర్యంలో పేపర్, మైదా పిండితో చేసిన గణేశ్ విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి.మండపాలను నిర్వాహకులు రాత్రిసమయంలో విద్యుత్ దీపాలతో సెట్టింగ్స్‌తో తీర్చిదిద్దడంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. దీంతో విభిన్న వినాయక విగ్రహాలను వీక్షించేందుకు ప్రజలు తరలివస్తున్నారు.



రాజస్థాన్‌భవన్‌లో మార్వాడి నవయువక్ గణేశ్ మండలి ఏర్పాటు చేసిన సెట్టింగ్




చంద్రశేఖర్‌కాలనీలో శ్రీ సిద్ధివినాయక గణేశ్ మండలి.. పద్మనాభస్వామి గణేశ్



ఖిల్లా చౌరస్తాలో .. చిరుధాన్యాల గణేశ్



గాజులపేటలో .. పసుపు కొమ్ములతో గణేశ్



మమ్మదేవినగర్‌లో .. గోమతి చక్రాల గణేశ్



ఖిల్లా రోడ్డు చౌరస్తాలో .. మట్టి దీపాలతో గణేశ్



రాణాగల్లిలో .. పేపర్, మైదా పిండి గణేశ్



వర్నిచౌరస్తాలో .. విభూతి గణేశ్

పూజలందుకుంటున్న గణనాథులు



క్యాంపస్‌లోని వినాయకుడికి పూజలు చేస్తున్న వీసీ యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరి

తెయూ(డిచ్‌పల్లి)/మోపాల్/సిరికొండ : తెలంగాణ యూనివర్సిటీ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి వీసీ ప్రొఫెసర్ యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి, అధ్యాపకులు, విద్యార్థులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ సంస్కృతి, సాంప్రదాయాలను పాటించడం అభినందనీయమన్నారు. మోపాల్ మండలం మోపాల్, కంజర్, కులాస్‌పూర్, మంచిప్ప, సిర్‌పూర్, న్యాల్‌కల్, ముదక్‌పల్లి, బాడ్సి, సింగంపల్లి, తదితర గ్రామాల్లో, సిరికొండ మండల కేంద్రంతో పాటు గడ్కోల్, పెద్దవాల్గోట్ గ్రామాల్లో వినాయక మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానం చేశారు.



వినాయక్ నగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

గణేశ్ నిమజ్జనానికి బల్దియా అధికారుల ఏర్పాట్లు

నిజామాబాద్ సిటీ : వినాయక నిమజ్జనం సందర్భంగా మున్సిపల్ అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈనెల 6న నిర్వహించే గణేశ్ శోభాయాత్ర ప్రారంభం నుంచి గమ్యస్థానం వరకు రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. మొదలు నుంచి చివరి వరకు ఇంజినీరింగ్, శానిటేషన్ సిబ్బందిని నియమిస్తూ మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ ఆదేశాలు జారీచేశారు. దుబ్బ బాలగంగాధర్ తిలక్ జంక్షన్ నుంచి పాత గంజ్ మీదుగా బోధన్‌బస్టాండ్, గురుద్వారా, పెద్దబజార్, గోల్‌హనుమాన్, పులాంగ్ చౌరస్తా, వినాయకుల బావి వరకు రూట్‌మ్యాప్‌లో అధికారులను నియమించారు. మున్సిపల్ డీఈలు సుదర్శన్‌రెడ్డి, భూమేశ్వర్, నరేందర్, సయ్యద్ వాజిద్, సాయిచంద్, పావని, టీపీఎస్‌లు అనుపమ, జి.శ్రీకాంత్, తదితరులున్నారు.

లండన్‌లో ఘనంగా గణేశ్ ఉత్సవాలు

నిజామాబాద్ రూరల్ :లండన్‌లో ప్రవాస భారతీయులు వినాయక చవితి ఉత్సవాలను సోమవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నరేష్ మెడిచేట్టి ఆధ్వర్యంలో 200 మంది సభ్యులు ఘనంగా పూజలు జరిపారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ.. సంస్కృతి సంప్రదాయాలను పాటించాలన్నారు.వేలం పాటలో లడ్డూను రూ.3.60 లక్షలకు సికింద్రాబాద్ వారాసిగూడకి చెందిన వేదశ్రీ బాణాల దక్కించుకున్నారని, లక్కీ డ్రాలో ఐదు గ్రాముల గోల్డ్‌ను అఖిల్ బండి గెలుచుకున్నారని తెలిపారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా సౌతాల్ మాజీ ఎంపీ.వీరేందర్ శర్మ, యూరప్ మహిళా అధ్యక్షురాలు,యూత్.సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గురుమిందర్,కమిలి ప్రెసిడెంట్ జాన్సన్ ఎడ్మన్ లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బండి అఖిల్, చరణ్, కార్తిక్, అన్విత్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



లండన్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు

ఖైరతాబాద్ గణేశ్‌ను దర్శించుకున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ వినాయకుడిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ. ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్, రామారావు పాటిల్‌తో కలిసి సోమవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజ, హారతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ హిందూ ధర్మ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న ఖైరతాబాద్ గణేశ్‌ని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గణేశ్‌ని ఆశీర్వాదంతో తెలంగాణ ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అంతకుముందు ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు.



పూజలో పాల్గొన్న బీజేపీ ఎమ్మెల్యేలు

నిత్యవసర సరుకుల పంపిణీ

ధర్పల్లి/సిరికొండ : వరదల కారణంగా ఇబ్బందులు పడుతున్న మండలంలోని వాడి గ్రామస్తులకు వర్ష, ప్రమీల, ప్రవీణ్ ల సహకారంతో వంద మంది కుటుంబాలకు ధర్పల్లి సీఐ భిక్షపతి, ఎస్సై కల్యాణి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామంలో దాతలు అందించిన విరాళాలతో కొనుగోలు చేసిన సరుకులను 70 కుటుంబాలకు అందజేశారు. కొండూర్ గ్రామంలోని బాధితులకు మోపాల్ మండలం నర్సింగ్‌పల్లికి చెందిన కాంట్రాక్టర్ రాములు రూ. 25 వేలు అందించారు. ధర్పల్లి మండలం ప్రాజెక్టు రామడుగు గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో బాధితులకు ఒక రోజుకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. చీమన్‌పల్లి శివబాలాజీ ట్రేడర్స్, సిరికొండ రాజరాజేశ్వర ట్రేడర్స్ కలిపి పది వేలు, చీమన్‌పల్లి గ్రామస్తులు ఏడు ఆయిల్ ప్యాకెట్ల కాటన్లు నిత్యావసర వస్తువులు, 25 కిలోల పప్పు, ధర్పల్లికి చెందిన గణేష్ మండలి వారు బాధితులకు ఒక పూట భోజనం, చిన్నవాల్గోట్‌కు చెందిన రొండ్ల సంతోష్‌రెడ్డి 15 చీరలు బాధితులకు అందజేశారు.



వాడిలో వంట సామగ్రిని అందిస్తున్న సీఐ భిక్షపతి, ఎస్సై కల్యాణి

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి



కొండూర్ గ్రామంలో బాధితులకు బియ్యం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి

సిరికొండ:మండలంలో వరదలతో జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులను ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి తెలిపారు. మండలంలోని కొండూర్ గ్రామంలో వరద బాధితులను ఆయన సోమవారం పరామర్శించారు. వరద తాకిడికి కూలిపోయిన ఇళ్లను, కప్పలవాగు వంతెన, రోడ్డును పరిశీలించారు. బాధితులకు 200 మందికి పది కిలోల బియ్యం, దుప్పట్లను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు వరదలతో తీవ్ర నష్టం వాటిల్లడం జరిగిందన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు రవి, బండారి నరేష్, రాజారెడ్డి, గర్గుల రాములు, సదానందరెడ్డి, పురుషోత్తం, పుప్పాల రవి, దేగాం సాయన్న, దేవేందర్, బాలనర్సయ్య, చెలిమెల నర్సయ్య, కోచర్ గంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజేందర్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ధర్పల్లి మండలం వాడి, నడిమి తండా, బీరప్ప తండాలో వరద బాధితులను మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి సోమవారం పరామర్శించారు. అనంతరం వాడి గ్రామంలో వరద బాధిత కుటుంబాలకు ఆయన నిత్యవసర సరుకులను పంపిణీతో పాటు దుప్పట్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ బాలరాజ్, చెలిమల నరసయ్య, సుభాష్, సురేందర్ గౌడ్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

నిజామాబాద్‌అర్బన్/మోపాల్: సీపీఎస్‌ను రద్దు చేయాలని పీఆర్టీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన మహాధర్నాకు జిల్లా ఉపాధ్యాయులు తరలివెళ్లారు. జిల్లా పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్ రెడ్డి కిషన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అంకం నరేశ్, ఆర్మూర్, ధర్పల్లి పీఆర్టీయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల్ వెంకటరాజారెడ్డి సతీష్ నాయకులు వెంకటేశ్వర గౌడ్ జలంధర్ సంతోష్ భార్గవ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా నుంచి దాదాపుగా 1500 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారని పేర్కొన్నారు. పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమల్జేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లాటికర్ రాము డిమాండ్ చేశారు. ఈమేరకు మండలంలోని సిర్‌పూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)కు వ్యతిరేకంగా టీటీయూ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు పట్టుకుని ఉపాధ్యాయులు నిరసన తెలియజేశారు. ఉపాధ్యాయులు మోహన్, హజారే శ్రీనివాస్, అక్బర్ బాషా, నరేష్‌రావు తదితరులున్నారు.



సిర్‌పూర్‌లో నిరసన తెలుపుతున్న టీచర్లు

బాధ్యతలు స్వీకరించిన ఐకేపీ సీసీలు

డిచ్‌పల్లి: టీజీ సెర్ప్ ఉద్యోగుల సాధారణ బదిలీల నేపథ్యంలో డిచ్‌పల్లి మండల సమాఖ్య లో పనిచేసిన క్లస్టర్ కోఆర్డినేటర్లు (సీసీ)లు ఇతర మండలాలకు బదిలీపై వెళ్లగా వారి స్థానాల్లో బదిలీపై వచ్చిన సీసీ లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని 8 క్లసర్లలో సీసీ లు ఎస్.హరిబాబు (మెంట్రాజ్‌పల్లి క్లస్టర్), ఎ.అశోక్ (సుద్దపల్లి), కే.సురేశ్ (రాంపూర్), కే.శ్రీధర్‌రెడ్డి (ఘన్‌పూర్), బి.గోవింద్ (మిట్టపల్లి), ఎస్.హరి (డిచ్‌పల్లి), ఎం.ఆరోగ్యరాణి (యానంపల్లి), టి.గిరీష్ కుమార్ (ధర్మారం(బి) క్లస్టర్) వీరు బాధ్యతలు నిర్వహించనున్నారు. ఏపీఎం రవీందర్‌రెడ్డిని సీసీలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలను సక్రమంగా అందేలా కృషి చేయాలని ఏపీఎం సూచించారు.



ఏపీఎం రవీందర్ రెడ్డిని సత్కరిస్తున్న సీసీలు

బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం చారిత్రక నిర్ణయం

నిజామాబాద్ సిటీ : రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రక నిర్ణయమని పీసీసీ ప్రధాన కార్యదర్శి నరేశ్ జాదవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్లతో బీసీల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. అనంతరం నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అంటేనే బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బీఆర్‌ఎస్, బీజేపీలు జీర్ణించుకోలేకపోతున్నాయని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్, డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, నాయకులు నరేందర్ గౌడ్, జావెద్ అక్రమ్, సేవాదళ్ సంతోష్, ప్రమోద్, మధుసూదన్, విఘ్నేష్ యాదవ్ తదతరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నరేశ్ జాదవ్

యంగ్ సైంటిస్ట్ పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థి



మోపాల్: స్పేస్ కిడ్స్ ఇండియా ఆధ్వర్యంలో చెన్నయ్‌లో ఇటీవల జరిగిన గ్రాండ్ ఫినాలే యంగ్ సైంటిస్ట్ ఇండియా పోటీల్లో బోర్గాం(పి) జెడ్పీహెచ్‌ఎస్ 10వ తరగతి విద్యార్థి సైని కార్తీక్ తన ప్రదర్శనలతో ప్రతిభ కనబర్చారు. సోలార్ పవర్‌తో వాటర్ ప్యూరిఫైర్, వ్యవసాయ వ్యర్థాలతో బయో ప్లాస్టిక్‌ను, బయో ప్లాస్టిక్‌తో రోడ్డును తయారు చేసిన ప్రాజెక్టును సైని కార్తీక్ ప్రదర్శించాడు. ఈ రోడ్డు నీటిని పీల్చుకుని భూగర్భజలాల మట్టాన్ని పెంచుతుంది. ప్రదర్శనలో మొత్తం 95 పాఠశాలలు పాల్గొనగా, బోర్గాం(పి) జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో మెమెంటో, మెడల్, సర్టిఫికెట్‌తో సైని కార్తీక్, గైడ్‌టీచర్ కే అనుపమను సత్కరించారు. విద్యార్థి, గైడ్ టీచర్‌ను పాఠశాల హెచ్‌ఎం శంకర్, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు.

ఆశావర్కర్ల అరెస్టు దారుణం



నిజామాబాద్ సిటీ : సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ తరలివెళ్తున్న ఆశావర్కర్లను ప్రభుత్వం అరెస్టు చేయడం దారుణమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహన్ తెలిపారు. నగరంలోని ఆశావర్కర్లను అరెస్టుచేసి తర్వాత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈసందర్భంగా నూర్జహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆశావర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.అక్రమ అ రెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు.ఆశావర్కర్లు రేణుక,లలిత,విజయ, సుకన్య, రేఖ,శోభ, సీహెచ్ నర్స లక్ష్మీ, సలీమా, సరూప, రాధా, రమా, పద్మ, బాలమణి, స్వప్న, రేవతి, విజయ, సాహిర, ఆసియా, లావణ్య, వనిత, దివ్య, సబిత, ఇందిర, లత, భాగ్య, రేణుక, చంద్రకళ, భారతి, చందన తదితరులున్నారు.

సంక్షిప్తం

నియామకం

మోపాల్: తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని ముదక్‌పల్లి ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుడు, రచయిత బానోత్ ప్రేమ్‌లాల్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీశ్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించిన సతీశ్‌రెడ్డికి ప్రేమ్‌లాల్ కృతజ్ఞతలు తెలిపారు.

పదోన్నతుల్లో నాట్ విల్లింగ్ అవకాశం కల్పించాలి

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో స్వచ్ఛందంగా తమకు పదోన్నతి వద్దు అనుకునే వారికి నాట్ విల్లింగ్ అవకాశాన్ని కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేశ్, గంగాధర్ కోరారు. ఈమేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. పదోన్నతుల్లో ఇప్పటికే రెండుసార్లు తమకు పదోన్నతి వద్దని తిరస్కరించిన వారి పేర్లను సీనియారిటీ లిస్టు నుంచి తొలగించాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మేతరి మల్లేశ్, శీను, ప్రతాప్, శ్రీనివాస్,లక్ష్మణ్, రవి, అశోక్, రవీందర్, శ్రీనివాస్ ఉన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో పోషకాహార దినోత్సవం

నిజామాబాద్ నాగారం: లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని గుర్బాబాది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ పోషకాహార దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు పండ్లు, ఎనర్జీ డ్రింక్ పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: ఒకే పాఠశాలను రెండు పేర్లతో నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న జిల్లా కేంద్రంలోని ఓ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా కమిటీ నాయకులు సోమవారం సౌత్ మండల విద్యాశాఖధికారి సాయరెడ్డికి సోమవారం ఫిర్యాదు చేశారు. జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్, నాయకులు పాల్గొన్నారు.

ఈద్గా పేరిట భూమి నమోదు చేయాలి

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి గ్రామ శివారు సర్వే నెంబర్ 836/4లో ఉన్న ప్రభుత్వ భూమిలో ముస్లిం శ్మశాన వాటిక, ఈద్గా ఉన్నాయని, రికార్డులో వాటి పేరిట భూమిని నమోదు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ రూరల్ ఇన్‌చార్జి షేక్ జుబేర్ హైమద్ కోరారు. ఈ మేరకు సోమవారం మైనారిటీ కమిటీ సభ్యులతో కలిసి డిచ్‌పల్లి తహసీల్దార్ కే.సతీష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. మైనారిటీ కమిటీ సభ్యులు షేక్ అరిఫ్ హైమాద్, షేక్ అబ్దుల్లా, షేకు జుబేర్ ఉన్నారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

సిరికొండ: మండల కేంద్రంలో బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. ప్రధాని మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్, మండలాధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, అధికార ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

సీబీఐ విచారణ కుట్రపూరితం

నిజామాబాద్‌అర్బన్: కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్‌ఎస్ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ దాదాన్నగారి మధుసూదన్‌రావు ఒక ప్రకటనలో ఆరోపించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై విచారణను సీబీఐకి అప్పగించడంతోనే కుట్రలు బయటపడ్డాయన్నారు.